రోడ్డు ప్రమాదంలో బీఆర్ఎస్ నేత మృతి

సురేందర్‌నాయక్(ఫైల్)

నందిగామ, డిసెంబర్ 25 : గుర్తు తెలియని వాహనం ఢీ కొట్టడంతో బీఆర్ఎస్ నాయకుడు మృతి చెందాడు. ఈ ఘటన తాటిగడ్డతండాలో సోమవారం జరిగింది. గ్రామస్తుల వివరాల ప్రకారం.. తాటిగడ్డతండాకు చెందిన జటావత్ సురేందర్‌నాయక్(40) అయ్యప్పస్వామి మాల ధరించి సోమవారం తెల్లవారుజామున స్కూటీ పై ఇంటికి వెళ్తున్నాడు. ఈ క్రమంలో గుర్తు తెలియని వాహనం వెనుక నుంచి ఢీ కొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. సురేందర్‌నాయక్ బీఆర్ఎస్ ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడిగా పని చేస్తున్నారు. సురేందర్ మృతితో తండాలో విషాదఛాయలు నెలకొన్నాయి. సురేందర్ నాయక్ అంత్యక్రియల్లో మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి, జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేశ్, సర్పంచ్ రాజు, వైస్ ఎంపీపీ మంజుల, ఎంపీటీసీ రాజు, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

అతిగా మద్యం తాగిన వ్యక్తి ..

షాబాద్, డిసెంబర్ 25: అతిగా మద్యం తాగి అపస్మారక స్థితిలోకి వెళ్లి ఓ వ్యక్తి మృతిచెందిన సంఘటన షాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్ఐ మహేశ్వర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. షాబాద్ మండలంలోని మాచన్‌పల్లి గ్రామానికి చెందిన బైండ్ల యాదయ్య(35)శనివారం రాత్రి గ్రామంలో అతిగా మద్యం తాగి అపస్మారక స్థితిలోకి చేరుకుని పడిపోయాడు. గమనించిన కుటుంబీకులు చికిత్స నిమిత్తం చేవెళ్ల ప్రభుత్వ దవాఖానకు తరలించగా అప్పటికే యాదయ్య మృతిచెందినట్లు అక్కడి వైద్యులు తెలిపారు. మృతుడి భార్య మనీలా ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

అనాథ చిన్నారులకు స్వెటర్లు అందజేత

శంకర్‌పల్లి, డిసెంబర్ 25 : క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని శంకర్‌పల్లి మండల పరిధిలోని డే స్ప్రింగ్ హౌస్ అనాథాశ్రమంలో పేద, అనాథ చిన్నారులకు చేవెళ్ల మండల పరిధి అంతారం గ్రామానికి చెందిన ఆర్ఎంపీ వైద్యుడు బేగరి వినోద్‌కుమార్ స్వెటర్లు పంపిణీ చేశారు. అనంతరం చిన్నారుల సమక్షంలో కేక్ కట్ చేసి క్రిస్మస్ వేడుకలు జరుపుకున్నారు. కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకులు, పాస్టర్ పురుషోత్తం, మల్లేశ్, ప్రేమ్‌కుమార్, చిన్నారులు పాల్గొన్నారు.

రామ మందిర నిర్మాణం చరిత్రాత్మకం

అయోధ్య రాముడి అక్షింతలు సర్పంచ్‌కు అందజేస్తున్న భాస్కర్‌యోగి

చేవెళ్లటౌన్, డిసెంబర్ 25: అయోధ్యలో రామ మందిరాన్ని నిర్మించడం చరిత్రాత్మకమని జాతీయ సాహిత్య పరిషత్ సంఘటన కార్యదర్శి డా.భాస్కర్‌యోగి, చేవెళ్ల గ్రామ సర్పంచ్ బండారి శైలజ అన్నారు. శ్రీరామ జన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్ట్ ఆధ్వర్యంలో సోమవారం చేవెళ్లలోని సీహెచ్ఆర్ గార్డెన్లో శ్రీరామ అయోధ్య శ్రీరాముల వారి స్పర్శ అక్షింతలు గ్రామాలకు పంపిణీ చేశారు. జనవరి 15వ తేదీ వరకు ప్రతి ఇంటికీ అందచేయాలని సూచించారు. కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్, వివిధ హిందూ క్షేత్రాల సంస్థలు, మండలంలోని రామ భక్తులు పాల్గొన్నారు.

రూ.5వేలు ఆర్థికసాయం అందజేత

కడ్తాల్, డిసెంబర్ 25 : గ్రామంలో కల్లు గీత కార్మికులకు అండగా ఉంటామని గ్రామ గౌడ సంఘం నాయకులు అన్నారు. మండల పరిధిలోని ఏక్వాయిపల్లి గ్రామంలో నెల రోజుల క్రితం బోల్గం కిష్టయ్య ప్రమాదవశాత్తు తాటి చెట్టుపై నుంచి కింద పడి తీవ్రంగా గాయపడ్డాడు. చికిత్స అనంతరం బాధితుడు ఇంటి వద్ద మంచానికే పరిమితమయ్యాడు. సోమవారం గౌడ సంఘం నాయకులు బాధితుడిని పరామర్శించి సంఘం తరపున రూ.5 వేలు ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు చింతకింది సత్తయ్య, సభ్యులు బద్రిపల్లి సాయిలు గౌడ్, జంగం శంకరయ్యగౌడ్, వాడల బాలరాజుగౌడ్, జంగం రాజు గౌడ్, నర్సింహాగౌడ్, బద్రిపల్లి శివగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

అవార్డు అందజేత

ఇబ్రహీంపట్నంరూరల్, డిసెంబర్ 25 : మంచాల మండలం ఆరుట్ల గ్రామానికి చెందిన నాయినంపల్లి శ్రీనివాస్‌కు ఉత్తమ భారత్ పురస్కారం అవార్డు వరించింది. ఆయన చేస్తున్న సేవా కార్యక్రమాలను గుర్తించిన యునైటెడ్ నేషన్స్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎకానమిక్ సోషల్ ఎఫైర్‌లో ప్రత్యేక హోదా కలిగిన అంతర్జాతీయ సంస్థ ద్వారా ఈ ఏడాది అందించబడిన ఉత్తమ భారత్ పురస్కారం దేశ అత్యున్నత పౌర పురస్కారం ఆదివారం రాత్రి రాజస్థాన్ రాష్ట్రంలోని జైపూర్ ఆడిటోరియంలో అందించారు. కార్యక్రమంలో స్పెషల్‌గెస్ట్ సాంకేత్ కర్పూడే, మినిస్ట్రీ ఆఫ్ టెలికమ్యూనికేషన్ ఆఫ్ ఇండియా అభయ్‌కుమార్, వైస్‌చాన్స్‌లర్ ప్రతాప్, ఇండియా ఫౌండర్ చైర్మన్ రెహ్మాన్, శ్రీనివాస్ తదితరలున్నారు.

వైభవంగా లక్ష్మీవేంకటేశ్వరస్వామి కల్యాణం

వేంకటేశ్వరస్వామి కల్యాణాన్ని నిర్వహిస్తున్న అర్చకులు

కడ్తాల్ : కల్యాణాన్ని తిలకిస్తున్న భక్తులు

కడ్తాల్, డిసెంబర్ 25 : మండలంలోని రాంపూర్ గ్రామంలో కొలువైన లక్ష్మీవేంకటేశ్వరస్వామి వారి బ్రహ్మోత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం అఖిలాండ బ్రహ్మాండ నాయకుడైన లక్ష్మీవేంకటేశ్వరస్వామి వారి కల్యాణోత్సవం వైభవం జరిగింది. ఆలయాన్ని కొబ్బరి, మామిడాకు తోరణాలు, వివిధ రకాల పూలతో ముస్తాబు చేశారు. వివిధ రంగుల పూల మాలలతో లక్ష్మీదేవి, అలివేలుమంగ, వేంకటేశ్వరస్వామి వార్ల దేవతమూర్తులను అందంగా ముస్తాబు చేశారు. అనంతరం జ్యోత్స్న-శ్యాంసుదర్‌రెడ్డి, యమున-శ్రీనివాస్ దంపతుల ఆధ్వర్యంలో స్వామి వారి కల్యాణం ఘనంగా జరిగింది. ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కల్యాణోత్సవంలో పాల్గొన్ని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ ఈవో స్నేహలత, ఉప సర్పంచ్ మోహన్‌రెడ్డి, సర్పంచ్‌లు శ్రీశైలం, రఘుపతి, రమేశ్‌యాదవ్, వరలక్ష్మీరాజేందర్‌రెడ్డి, నాగమణి, లింగంగౌడ్, ఎంపీటీసీలు సుధాకర్‌రెడ్డి, రమేశ్, నాయకులు ప్రభాకర్‌రెడ్డి, అర్జున్‌రెడ్డి, వెంకటయ్య, శ్రీనివాసాచారి, యాదయ్య, హరిమోహన్‌రెడ్డి, తిరుపతిరెడ్డి, జగ్గారెడ్డి, కృష్ణ, నయీముద్దీన్, జస్వంత్, ఆంజనేయులు పాల్గొన్నారు.

పోలీసులు ప్రజలతో స్నేహభావంతో మెలగాలి

పోలీస్ సిబ్బందితో మాట్లాడుతున్న షాద్‌నగర్ ఏసీపీ రంగస్వామి, పక్కన సీఐ వెంకటేశ్వర్లు, ఎస్ఐ బలరాం

- షాద్‌నగర్ ఏసీపీ రంగస్వామి

ఆమనగల్లు, డిసెంబర్ 25 : పోలీస్ సిబ్బంది ప్రజలతో స్నేహభావంతో మెలగాలని షాద్‌నగర్ ఏసీపీ రంగస్వామి అన్నారు. సోమవారం ఆమనగల్లు పోలీస్ స్టేషన్‌ను ఆయన సందర్శించారు. పోలీస్ సిబ్బందితో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి వివిధ అంశాలపై మాట్లాడి సలహాలు, సూచనలు చేశారు. అదే విధంగా శాంతి భద్రతల విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, చర్యల గురించి స్థానిక ఎస్ఐ బలరాంకు సూచించారు. అనంతరం పోలీస్ స్టేషన్‌లో సంబంధిత రికార్డులు పరిశీలించారు. ఆయన వెంట సీఐ జే. వెంకటేశ్వర్లు ఉన్నారు.

రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు

ఆమనగల్లు, డిసెంబర్ 25 : రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని పౌర సరఫరాల శాఖ ఎన్‌ఫోర్స్‌మెంట్ డిప్యూటీ తహసీల్దార్ మాచన రఘునందన్ అన్నారు. సోమవారం ఆమనగల్లు, తలకొండపల్లి గ్రామాల్లో పర్యటించి రైతులతో మాట్లాడారు. రైతులు కష్టపడి పండించిన వడ్లను నేరుగా మిల్లులకే చేర్చాలని, దళారులను నమ్మి మోసపోవద్దని సూచించారు. ధాన్యం సేకరణ కేంద్రాల్లో ఏమైనా ఇబ్బంది ఉందా? అని రైతులను అడిగి తెలుసుకున్నారు. రైతులు పండించిన పంట వివరాలు ట్యాబ్‌లలో అప్‌డేట్ అయ్యాయా లేక ఏమైనా సాంకేతిక సమస్యలు ఉన్నాయా? అని ఆరా తీశారు.

రైతులతో మాట్లాడుతున్న డిప్యూటీ తహసీల్దార్

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

కడ్తాల్, డిసెంబర్ 25 : మైసిగండిలోని ఓ గార్డెన్‌లో మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1996-97 బ్యాచ్ విద్యార్థులు సోమవారం పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని నిర్వహించారు. తమ విద్యాభ్యాసం నాటి విషయాలు, సంఘటనలను గుర్తు చేసుకున్నారు. ఆటపాటలు, క్విజ్ పోటీలు, డ్యాన్స్‌లతో సరదాగా గడిపారు. నాటి ఉపాధ్యాయులను సన్మానించారు. చదువుకున్న ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి సహకారం అందిస్తామని ప్రకటించారు. కార్యక్రమంలో విశ్రాంత హెచ్ఎం నారాయణరెడ్డి, ఉపాధ్యాయులు సూర్యప్రకాశ్‌రావు, నిరంజన్, వీరారెడ్డి, విద్యార్థులు జయేందర్‌రెడ్డి, మల్లేశ్, రామునాయక్, శేఖర్, కొమురయ్య, అశోక్, మల్లేశ్, చంద్రశేఖర్, రాజేందర్, నర్సింహ, శ్రీశైలం, చందు, వెంకటేశ్, జహంగీర్, రవీందర్, నవనీత, మంజుల, సువర్ణ, శైలాజ, కల్పన, పరిమళ, కృష్ణవేణి పాల్గొన్నారు.

ప్రజా పాలన కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలి

- ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి

పంచాయతీరాజ్ అధికారుల సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి

ఇబ్రహీంపట్నంరూరల్, డిసెంబర్ 25 : ప్రభుత్వం ఎంతో ఉన్నత ఆశయంతో ఈ నెల 28 నుంచి జనవరి 6 వరకు గ్రామాల్లో నిర్వహించనున్న ప్రజాపాలనపై ప్రజలకు అవగాహన కల్పించాలని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి సూచించారు. సోమవారం తొర్రూరు క్యాంపు కార్యాలయంలో పంచాయతీరాజ్ అధికారులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రజా సమస్యల పరిష్కారంతో పాటు ప్రజలకు ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయటం కోసం నిర్వహించే గ్రామసభలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ అధికారులు పాల్గొన్నారు.

ఆశయ సాధనకు కృషి చేయాలి

చేవెళ్లటౌన్, డిసెంబర్ 25: మాజీ ప్రధాని వాజ్‌పేయి ఆశయ సాధనకు కృషి చేయాలని బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి అత్తెల్లి అనంతరెడ్డి అన్నారు. వాజ్‌పేయి జయంతి సందర్భంగా సోమవారం మండల కేంద్రంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

దుప్పట్లు పంపిణీ

మొయినాబాద్ : మాజీ ప్రధానమంత్రి వాజ్‌పేయి దేశానికి సుపరిపాలన అందించారని చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం అన్నారు. మండల పరిధిలోని శ్రీరాంనగర్ గ్రామంలో వాజ్‌పేయి జయంతిని సోమవారం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ సన్‌వల్లి ప్రభాకర్‌రెడ్డి గ్రామంలో దుప్పట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మధుసూదన్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, శ్రీశైలం, భూపాల్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, శివశంకర్ పాల్గొన్నారు.

దుప్పట్లు పంపిణీ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే రత్నం